janodaya

# జనోదయ

RNI No - APTEL/2022/81596

కరీంనగర్ శనివారం 24.01.2026 సంపుటి : 03 సంచిక : 53 పేజీలు : 08 వెల: రూ.5


Karimnagar Saturday 24.01.2026 Volume: 03 Issue 53 Pages 08 Cost 5/

తెలుగు దినపత్రిక

సీఎం రేవంత్ రెడ్డి చుట్టూ వివాదాలు,స్కాంల మబ్బులు కమ్ముకుంటు న్నాయి.సింగరేణిలో భారీ కుంభకోణం జరిగిందని దీనికి కింగ్ పిన్‌గా సీఎం రేవంత్ బావమర్ది సృజన్ రెడ్డి ఉన్నారని ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ బలంగా ఆరోప ణలు చేస్తోంది..సింగరేణిలో రేవంత్ రెడ్డి బావమర్ది పాగా వేసి వందల కోట్ల రూపా యల టెండర్లను అక్రమ పద్ధతిలో దక్కిం చుకున్నారని,ఈ విషయాన్ని ప్రశ్నించి నందుకే సిట్ పేరిట తమను కేసులతో వేధిస్తున్నారని బీఆర్ఎస్ అగ్రనేతలు కేటీ ఆర్,హరీశ్ రావులు తీవ్రమైన ఆరోపణలు చేస్తున్నారు.

## రేవంత్‌ది రాజకీయమే





### బాబుతో దోస్తీ..కేసీఆర్‌తో కుస్తీ

### ఏదైనా ఒకటే.. టార్గెట్ అదే

2

కె.ఆర్ ఉన్నమాట

# రాధాకృష్ణ నీది కట్టుకథ అని ఒప్పుకో





## లేదంటే నా వ్యక్తిత్వ హననంగా పరిగణించాల్సి వస్తుంది

**రాధాకృష్ణ ఎవరి సంతోషం కోసం, ఎవరిని ఆనంద పరచడం కోసం రాశాడో ?**

- సింగరేణిలో అన్ని టెండర్లు, కాంట్రాక్టుల పైన విచారణకు సిద్ధం
- రాష్ట్ర ముఖ్యమంత్రిని ఒప్పించి విచారణకు ఆదేశాలు ఇప్పిస్తా
- 40 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నా
- ఎన్నో ఉన్నత విలువలు కలిగి ఉన్న
- నా వ్యక్తిత్వంపై దాడి సమంజసం కాదు
- సింగరేణి కార్మికుల కష్టాన్ని స్వయంగా చూశా
- సింగరేణిపై రాబందులను వాలనివ్వ
- తప్పుడు రాతలతో సింగరేణి సంస్థకు నష్టం
- సృజన్ రెడ్డి కంపెనీకి సీఎంకి సంబంధం లేదు
- ఆ కంపెనీ యాజమాని నాటి టీఆర్ఎస్ ఎమ్మెల్యేకు కుమార్తెనే
- ఆంధ్రజ్యోతి ఎండీ వేమూరిపై డిప్యూటీ సీఎం భట్టి ఫైర్

**రాధాకృష్ణ తాను రాసిన రాతలు అవాస్తవమని, తిరిగి ప్రజలకు వివరించాలి.. లేనట్లయితే తదుపరి చర్యలు తీసుకుంటా**

**జనోదయ : హైదరాబాద్:** సింగరేణి కాంట్రాక్టులపై ఆంధ్ర జ్యోతి సంస్థల ఎండీ వేమూరి రాధాధాకృష్ణ తనపై చేసిన ఆరోపణలు పూర్తి నిరాధారమైనవి, వాస్తవ దూరమైనవని, కనుక రాధాకృష్ణ తాను రాసినవన్నీ అవాస్తవాలు అని స్వయంగా తిరిగి రాయాలని లేనట్లయితే ఆయన రాతలు వ్యక్తిత్వ హననం జరిగినదిగా భావించాల్సి ఉంటుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు హెచ్చరించారు. శనివారం ఉదయం జ్యోతి రావు పూలే భవన్‌లో ఆయన ప్రత్యేక విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఇటీవల తనపైన మరియు సింగరేణి పైన వస్తున్న వార్తలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సింగరేణిలో పనిచేస్తున్న దాదాపు 42 వేల మంది పర్మినెంట్ ఉద్యోగులు, 30 వేల మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల మనోధైర్యాన్ని దెబ్బతీసేలా వస్తున్న కథనాలు తనను ఆవేదనకు గురిచేశాయన్నారు. సింగరేణిలో టెండర్లు, వాటికి సంబంధించిన టెండర్లు కానీ వాటికి సంబంధించిన ఫైళ్లు గానీ తన వద్దకు గానీ రాష్ట్ర ప్రభుత్వం వద్దకు రావని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. పారదర్శకంగా సేవలు అందించేందుకు సింగరేణి కాలరీస్ సంస్థకు ఒక బోర్డు ఉందని, అందులో సీనియర్ అధికారులు ఉంటారని, వారంతా ఒక స్వయంప్రతిపత్తితో నిర్ణయాలు తీసుకుంటారని అని పేర్కొన్నారు. అన్ని నిర్ణయాలు సంస్థలో అమలులో ఉన్న విధివిధానాలు, నిబంధనల ప్రకారమే స్వతంత్రంగా తీసుకుంటారని, రాజకీయ జోక్యానికి ఎక్కడా అవకాశం లేదని ఆయన స్పష్టం చేశారు.ముఖ్యంగా సింగరేణి సంస్థ నైనీ బొగ్గు బ్లాకు కాంట్రాక్ట్ విషయంలో కాంట్రాక్టర్లు ముందుగా సైట్ విజిట్ చేయాలని, ఆ మేరకు గని అధికారుల నుంచి సైట్ విజిట్ సర్టిఫికెట్ పొందితేనే కాంట్రాక్టులో బిడ్డింగ్ చేయడానికి అర్హత కల్పిస్తూ తానేదో కొత్త నిబంధన పెట్టినట్లు రాధాకృష్ణ పేర్కొన్నారని, ఈ నిబంధన దేశంలో మరెక్కడా లేదని కేవలం కొందరు భట్టి విక్రమార్కకు చెందిన వారికి కాంట్రాక్టు (మిగతా 6లో...)


6

## నైని టెంటర్లు రద్దు చేశారంటే స్కాం జరిగినట్లే కదా?

మాజీ మంత్రి హరీష్ రావు సూటి ప్రశ్న



# రేవంత్‌ది రాజకీయమే



## బాబుతో దోస్తీ..కేసీఆర్‌తో కుస్తీ
## ఏదైనా ఒకటే.. టార్గెట్ అదే





కె.ఆర్
ఉన్నమాట

**తెలంగాణ** సీఎం రేవంత్ రెడ్డి చుట్టూ వివాదాలు,స్కాంల మబ్బులు కమ్ముకుంటున్నాయి.సింగరేణిలో భారీ కుంభకోణం జరిగిందని దీనికి కింగ్ పిన్‌గా సీఎం రేవంత్ బావమర్ది సృజన్ రెడ్డి ఉన్నారని ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ బలంగా ఆరోపణలు చేస్తోంది.సింగరేణిలో రేవంత్ రెడ్డి బావమర్ది పాగా వేసి వందల కోట్ల రూపాయల టెండర్లను అక్రమ పద్ధతిలో దక్కించుకున్నారని,ఈ విషయాన్ని ప్రశ్నించినందుకే సిట్ పేరిట తమను కేసులతో వేధిస్తున్నారని బీఆర్ఎస్ అగ్రనేతలు కేటీఆర్,హరీశ్ రావులు తీవ్రమైన ఆరోపణలు చేస్తున్నారు.సింగరేణిలో సీఎం రేవంత్ రెడ్డి బామ్మర్ది అతని బినామీల పేర్లతో చేపట్టిన స్కామ్‌ల వివరాలన్నింటినీ ఆధారాలతో బయటపెడతామని వారు హెచ్చరిస్తున్నారు.మరోవైపు నైనీ బొగ్గు బ్లాకుల వ్యవహారంలో తనను అవినీతి పరునిగా జనం ముందు నిలబెట్టారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సింగరేణి గుట్టు మొత్తం విప్పే పనిలో ఉన్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. నైని బొగ్గు గనుల టెండర్లు ప్రారంభం కాక ముందే అవినీతి జరిగినట్టు రాయించిన రాతల మీద ఆయన రగిలిపోతున్నారనే గుసగుసలు విన్పిస్తున్నాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సింగరేణిలో ఏం జరిగిందో.. ఓపెన్ కాస్టు గనుల ఓబీ టెండర్లు, కోల్ ట్రాన్స్‌పోర్టు బిడ్లు, జిలెటిన్‌స్టిక్స్ కాంట్రాక్టు తదితర అంశాలను సింగరేణి అధికారుల నుంచి సమాచారం తెప్పించుకుని మొత్తం గుట్టును తవ్వి తీస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి.నైని బొగ్గు గనుల వ్యవహారంపై కేంద్ర మంత్రిత్వ శాఖ వేసిన సాంకేతిక కమిటీ సభ్యులతో భట్టి సమావేశమైనట్టు తెలిసింది. అదేవిధంగా సింగరేణి మాజీ ఉన్నతాధికారితో కూడా భట్టి విక్రమార్క సుదీర్ఘ చర్చలు జరిపి సమాచారాన్ని, ఫైళ్లను తెప్పించుకుని అధ్యయనం చేసినట్లుగా తెలుస్తోంది.మొత్తం మీద తన మీద ఆంధ్రజ్యోతి పత్రికలో వచ్చిన కథనంపై భట్టి విక్రమార్క రగిలిపోతున్నారని,అసలు సింగరేణిలో నెలకొన్న కుంభకోణాల గుట్టు మొత్తం అధిష్టానం ముందు విప్పాలనే వ్యూహంలో డిప్యూటీ సీఎం ఉన్నట్లుగా ప్రచారం జరుగుతోంది.ఇదంతా ఇలా ఉంటే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో రేవంత్ సర్కార్ దూకుడు ప్రదర్శిస్తోంది. ఈ కేసు దర్యాప్తు చేయడానికి సజ్జనార్ నేతృత్వంలోని ప్రత్యేక సిట్ అధికారులు మాజీ మంత్రులు హరీశ్ రావు,కేటీఆర్‌లను సుదీర్ఘంగా విచారించడంతో రాష్ట్రంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. తదుపరి మాజీ సీఎం కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చి విచారిస్తారనే ప్రచారం ఊపందుకున్నది.సింగరేణిలో సీఎం రేవంత్ బామ్మర్ది కుంభకోణాలను బయటకి తీస్తున్నందుకే డైవర్షన్ పాలిట్రిక్స్‌ని రేవంత్ చేపడుతున్నారని బీఆర్ఎస్ అగ్రనేతలు విమర్శలు చేస్తున్నారు.తాజాగా సింగరేణిలో మరో భారీ కుంభకోణం జరిగిందని మాజీ మంత్రి హరీష్ ఆరోపించడం మరింత కాక రేపుతోంది.ఓ వైపు సింగరేణిలో భారీ స్కామ్‌లు అంటూ ప్రతిపక్ష బీఆర్ఎస్ ఆరోపణలు చేస్తుండగా మరోవైపు ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ అంటూ బీఆర్ఎస్ అగ్రనేతలపై సిట్ విచారణలు రాష్ట్రంలో రాజకీయం వేడెక్కేలా చేస్తున్నాయి.

అయితే ఫోన్‌ట్యాపింగ్ విచారణలో అలా అధికారులు అలా అడిగారు..వీరు విచారణ చేశారు..ఈ ఈ ప్రశ్నలు వేశారు..అంటే రహస్యంగా జరిగే విచారణ వివరాలను కొన్ని మీడియాల్లో కథనాలు వేయడం చూస్తే దీనివెనక మీడియా అత్యుత్సాహమో లేక కావాలనే మీడియా సంస్థలకు లీకులు ఇస్తున్నారో తెలియాల్సి ఉంది.లీకులతో తమ వ్యక్తిత్వాన్ని హననం చేసే ప్రయత్నం చేస్తున్నారంటూ కేటీఆర్ మండిపడ్డారు.తనని ఒంటరిగానే సిట్ అధికారులు విచారించరాని మరే రావు తన పక్కన లేరని కేటీఆర్ మండిపడ్డారు. అయితే మీడియాలో మాత్రం మాజీ పోలీసు అధికారి రాధాకిషన్‌రావుతో కలిపి కేటీఆర్‌ని విచారిస్తున్నారంటూ కొన్ని మీడియాల్లో కథనాలు రావడం గమనార్హం.అనంతరం సిట్ చీఫ్ సజ్జనార్ లీకులు,అసత్య కథనాలతో తమకు సంబంధం లేదని కేటీఆర్‌ని ఒంటరిగానే విచారించామని తేల్చిచెప్పడం విశేషం. అయితే రాష్ట్ర రాజకీయాలంతా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపైన మాత్రమే చర్చించాలనే ప్రయత్నం కొన్ని మీడియా సంస్థల ద్వారా జరుగుతున్నట్లుగా పరిస్థితులను బట్టి అర్థం చేసుకోవాలి.ఓ పక్క సింగరేణి బొగ్గు స్కాంలపై ఆరోపణలు చుట్టిముడుతున్న వేళ ఆ ఆరోపణలపై రేవంత్ ప్రభుత్వం సరియైన వివరణ ఇంతవరకూ ఇవ్వకపోవడం గమనార్హం. పైగా సీఎం రేవంత్ రెడ్డి అనుకూల మీడియా ఆంధ్రజ్యోతి పత్రికలోనే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు వ్యతిరేకంగా నైనీ బొగ్గు బ్లాకుల వ్యవహారంలో అవినీతి అంటూ కథనం రావడంతో ఈ వ్యవహారంలో ప్రభుత్వం పూర్తిగా ఇరుక్కుపోయినట్లయింది. ఈ పరిస్థితుల్లో ప్రతిపక్ష బీఆర్ఎస్ అగ్రనేతలు రోజుకో స్కాం అంటూ ఆరోపణలు చేస్తుండటంతో సీఎం రేవంత్ రెడ్డి పూర్తిగా ఇరకాటంలో పడిపోయారని అంటున్నారు.అసలు ఈ సింగరేణిలో తన బామ్మర్ది సృజన్‌రెడ్డికి కాంట్రాక్టులు ఉన్నాయా? ఉంటే ఏ సంవత్సరంలో టెండర్లు దక్కించుకున్నారు? ఆయన ఎప్పటినుంచి ఈ కాంట్రాక్టులను చేపడుతున్నారు? అసలు మొదటి నుంచి ఆయన చేస్తున్న వ్యాపారం ఏంటనే వివరాలను రేవంత్ రెడ్డి అధికారికంగా ప్రజలకు ఆధారాలతో వివరించాల్సి ఉంది.కానీ ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతల నుంచి వస్తున్న ఆరోపణలను,అలాగే ఆంధ్రజ్యోతి పత్రికలో వచ్చిన కథనంపై ఇంతవరకూ స్పష్టమైన వైఖరి, చర్యలు తీసుకోకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.అసలు ఆంధ్రజ్యోతి పత్రికలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు వ్యతిరేకంగా వచ్చిన కథనం వెనక ఉన్నది సీఎం రేవంత్ రెడ్డే అనే ఆరోపణలు తీవ్రస్థాయిలో ఉన్నాయి. వచ్చిన ఆరోపణలపై చర్యలు తీసుకోవడంలో రేవంత్ విఫలం అవడం కూడా ఈ ఆరోపణలకు బలాన్ని చేకూర్చుతున్నాయి.ఇదే అంశం రాష్ట్ర మంత్రివర్గంలో చీలికలకు దారితీసిందనే ప్రచారం ఉంది. స్వయంగా రాష్ట్ర డిప్యూటీ సీఎం మీదనే ఓ పత్రిక ఇలా కథనం రాసినప్పుడు వెంటనే తీవ్రమైన చర్యలు తీసుకోవాల్సిన సీఎం రేవంత్ రెడ్డి సరియైన రీతిలో స్పందించకపోవడంతో ఈ వ్యవహారంలో ఏదో జరిగిందనే అనుమానాలకు బలాన్ని ఇచ్చినట్లయింది.ఓ పక్క ఎన్టీవీలో మంత్రి కోమటిరెడ్డి మీద ప్రసారం అయిన అనైతిక కథనంతోపాటు మరో మంత్రి పొన్నం ప్రభాకర్ మీద కొన్ని మీడియాల్లో వచ్చిన తప్పుడు కథనాలతో రేవంత్ మంత్రివర్గం మీద ప్రజల్లో చులకన భావం ఏర్పడేలా చేసింది.దీనికంతటికి కారణం స్వంత పార్టీ నేతలనే అభిప్రాయం ఉంది. అదే విధంగా బీఆర్ఎస్‌ని బొందపెడితేనే ఎన్టీరామారావుకు అసలైన నివాళి అంటూ సీఎం రేవంత్ రెడ్డి తెలుగుదేశం కార్యకర్తలకి ఖమ్మం సభలో హితభోద చేయడం నవ్వులపాలయింది.ఓ పార్టీకి సీఎంగా ఉన్న వ్యక్తి మరో పార్టీకి పురుడు పోయాలంటూ చేసిన వ్యాఖ్యలు విమర్శలపాలయ్యాయి.ఇప్పటికే సీఎం రేవంత్ వ్యవహార శైలి మీద తెలుగుదేశం ముద్ర బలంగా ఉంటుంది.ఏపీ మాజీ సీఎం చంద్రబాబు ప్రభావం రేవంత్ మీద అధికంగా ఉందనే విమర్శలు ఎప్పటి నుంచో ఉన్నాయి.దీనికి తోడు ఆ సామాజిక వర్గం మీడియాతో కూడా రేవంత్ బాగా కల్సిపోయారు.ఓ సామాజిక వర్గం అయితే తెలంగాణలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సర్కార్ మీద ప్రేమ కన్నా కేవలం రేవంత్ రెడ్డి సీఎంగా ఉండటం మీదనే అభిమానిస్తున్నారు.దీనికి కారణం రేవంత్ రెడ్డి చంద్రబాబుకు అనుకూలంగా ఉన్నారనే కారణంతోనే.అదేవిధంగా సీఎం రేవంత్ రెడ్డి మీద తెలుగుదేశం అనుకూల మీడియా ప్రభావం విపరీతంగా ఉందని వారి మాయలో పడి వాస్తవాలను మర్చిపోతున్నారనే ఆరోపణలున్నాయి.ఓ సీఎంగా ఉన్న వ్యక్తి ఓ వర్గం మీడియా అధిపతి ఇంటికి వెళ్ళి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పడం ఏంటి? సీఎంగా అయిన కొత్తలోనే స్వయంగా సదరు మీడియా స్టూడియోకి వెళ్ళి సదరు యజమాని ముందు చేతులు కట్టుకుని కూర్చుని ఉండటంపై సర్వత్రా విస్మయం వ్యక్తం చేశారు.ఈ పరిస్థితుల్లో అలాంటి మీడియాలోనే తమ ప్రభుత్వ డిప్యూటీ సీఎం మీదనే అవినీతి కథనం వస్తే దాని వెనక ఆయన ఉన్నారని అనుకోవడం సహజమే కదా?ఇలా వస్తున్న బొగ్గు కుంభకోణంపై, మీడియాలో వచ్చిన కథనాలపై ఇంత వరకూ సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన వివరణ ఇవ్వకపోవడం రాష్ట్రంలో అటు ప్రభుత్వం ఇటు కాంగ్రెస్ పార్టీకి తీరని నష్టం కల్గించే పరిణామమే. ఇంత జరుగుతున్నా రేవంత్ రెడ్డి ఎందుకు ఇలా వ్యవహరిస్తున్నారు?ఆయనకు పాలనలో అనుభవ లేమితో ఇలా జరుగుతుందా? అనే ప్రశ్న సర్వత్రా ఉంది.అయితే సీఎం రేవంత్ ఓ ప్రణాళిక ప్రకారమే..ఓ వ్యూహం ప్రకారమే పక్కా రాజకీయం చేస్తున్నారనే అర్థం చేసుకోవాలి.తను కాంగ్రెస్ వాది కాదు..తనకు కాంగ్రెస్ మూలాలతో, సిద్ధాంతాలతో పనిలేదు.పార్టీలు మారడం రేవంత్ రెడ్డికి కొత్తేమీ కాదు.తను ఈ రాష్ట్రానికి సీఎం కావాలనుకున్నారు.. ..అయ్యారు..దానికోసం అటు ఏపీ సీఎం చంద్రబాబుతో సంబంధాలను నెరిపారు. .ఆ వర్గంతో లాబీయింగ్ చేసి ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలకు దగ్గరయ్యి ఎందరో సీనియర్లు ఉన్న కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి వరకు ఎగబాకారు.తన రాజకీయ ఎదుగుదలకు ఓ వర్గం మీడియా మద్దతు అవసరం..అందుకోసం ఆ వర్గ మీడియాలకు అనుకూలంగా వ్యవహరిస్తుంటారు. అదే విధంగా తెలంగాణలో ఉన్న తన మాజీ పార్టీ అభిమానుల మద్దతు దక్కడానికి ఆ పార్టీ అనుకూల ప్రసంగాలు చేస్తూ ఆ పార్టీ అభిమానుల మద్దతును గంపగుత్తగా దక్కించుకున్నారు.ఇక పక్క రాష్ట్ర సీఎం ఎలా రాజకీయం చేస్తున్నారో అవన్నీ వంటబట్టించుకున్నారు.ఏపీలో అదిగో అమరావతి అంటూ చంద్రబాబు పదేండ్లుగా ఎలా ప్రజలకు వైకుంఠాన్ని చూపెడుతున్నారో కాగితాల్లో మాత్రమే ఎలా విజనరీ నేతగా కీర్తించబడుతున్నాడో అచ్చం అలానే తెలంగాణలో రేవంత్ ఫ్యూచర్ సిటీ అంటూ ఓ అద్భుత నగరాన్ని ఆవిష్కరిస్తున్నారు.ఏపీలో ప్రత్యర్థి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని స్వంత చెల్లితో ఎలా దెబ్బతీయాలో అమలు చేసి అక్కడ సక్సెస్ అయిన తీరు ఇక్కడ కేటీఆర్ మీద చెల్లెలు కవిత అస్త్రాన్ని ప్రయోగిస్తున్నారనే ప్రచారం ఉంది.ప్రతిపక్ష పార్టీ నాశనమే అధికార పక్షానికి కావాలనే వ్యూహంతోనే కవిత అడుగులు ఉంటున్నాయనే ప్రచారం ఉంది.దీనంతటికి సీఎం రేవంత్ రెడ్డే వెనక ఉండి ఆడిస్తున్నారనే విమర్శలు బలంగా ఉన్నాయి.ఇలా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అసలు సిసలు రాజకీయమే చేస్తున్నారని లోతుగా పరిశీలిస్తే అర్థమవుతుంది.ఓ పక్క తన మాట వినని మంత్రివర్గ సహచరులు, పార్టీలో సీనియర్లను అదుపులో ఉంచుకోవడంతోపాటు ప్రత్యర్థి పార్టీని నాశనం చేయాలనే ద్విముఖ వ్యూహంతో రేవంత్ అడుగులు వేస్తున్నారనిపిస్తోంది. రాష్ట్రంలో మళ్ళీ కేసీఆర్ అనే మొలకను మొలవనివ్వను అని రేవంత్ పదేపదే శపథాలు చేయడం వెనక కూడా తను వేసుకున్న ప్రణాళిక ప్రకారమే అంటారు.అసలు రేవంత్ రెడ్డి అనే వ్యక్తి కాంగ్రెస్ వాదికాదని ఆయనకు కాంగ్రెస్ సిద్ధాంతాలతో పనిలేదని అవసరమైతే అధిష్టానంను కూడా తనకు వ్యతిరేకంగా పరిస్థితులున్నప్పుడు ధిక్కరించే రాజకీయమే రేవంత్ వ్యూహమని అంటారు. ఇందుకోసం తన బలం అంటూ కొంతమంది ప్రజాప్రతినిధులను తయారు చేసుకోవడం,రాష్ట్రంలో బీజేపీ,తెలుగుదేశం,జనసేన కూటమిలకు ప్రాణం పోయడం తీరా వచ్చే ఎన్నికల్లో హంగు ఏర్పడే సందర్భంలో తనని కాదనే సందర్భంలో తన వర్గాన్ని చీల్చి కూటమి మద్దతుతో మళ్ళీ అధికారాన్ని చేపట్టడమనే ఎత్తుగడ రేవంత్ వేస్తున్నారనే గుసగుసలు ఉన్నాయి. ఇటీవల తరచుగా మరో పదేళ్లు నేనే సీఎం అంటూ ఆయన ప్రసంగించడం వెనక మర్మం అదే అనేవారున్నారు. రేవంత్ రెడ్డి మంత్రులకు,పార్టీ నేతలకు అంత తేలిగ్గా దర్శనమివ్వరనే ప్రచారం బయట ఉంది.కానీ కొంత మంది ఎమ్మెల్యేలు నిత్యం ఆయన వెనకే ఉండటం గమనార్హం.వీరిలో కొంతమంది కొత్తగా ఎన్నికయిన ఎమ్మెల్యేలు. ఇలాంటివారందరిని సీఎం రేవంత్ ఎందుకు వెనకనే ఉంచుకుంటున్నారనే అనుమానాలు జనంలో ఉన్నాయి.దీనికి కారణం కరుడుగట్టిన కాంగ్రెస్ వాదులైతే రేపొద్దున పార్టీ లైన్ దాటి తమకు బలంగా మద్దతు ఇవ్వరనే విషయం పసిగట్టిన రేవంత్ పార్టీలు మారే నైజం ఉన్నవారైతే రేపొద్దున తనకు బలం నిరూపించుకునే సందర్భంలో వారు తేలిగ్గా తమ వైపు ఉంటారనే నమ్మకంతోనే కొందరు ప్రజాప్రతినిధులను వెనకనే ఉంచుకుంటున్నారని అంటున్నారు.గడిచిన ఎన్నికల సమయంలో కూడా రేవంత్ రెడ్డి కొందరు ప్రజాప్రతినిధులకు పార్టీ పరంగా అందే సాయం కన్నా తను స్వయంగా మరింత ఆర్థిక అవసరాలను కొంతమంది పార్టీ అభ్యర్థులకు ఇచ్చినట్లుగా ప్రచారం ఉంది.ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు సరిపడా ఆర్థిక వనరులను సమకూర్చడంలో రేవంత్ సక్సెస్ అయిన నేతగా పేరుంది.వచ్చే ఎన్నికలనాటికి పార్టీ తరపున కన్నా వ్యక్తిగతంగా తనకు దగ్గరగా ఉండే నేతలకే మెజార్టీ టికెట్లు దక్కేలా చేసుకోవడంతోపాటు వారికి ఎన్నికల బరిలో నిలవడానికి సరిపడా ఆర్థిక వనరులను సమకూర్చడం అనే వ్యూహం రేవంత్‌లో ఉందంటారు.ఇది అసలు కాంగ్రెస్ కాదని..తెలుగుదేశం కాంగ్రెస్ పార్టీ అనే విమర్శలున్నాయి. వలసవాద పార్టీ నాయకులదే ప్రస్తుతం హవా నడుస్తోందని దీన్ని రేవంత్ ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు ఆ పార్టీ సీనియర్ల నుంచి ఉంది.అయితే ఇందులో మంచి ఉందా? చెడు ఉందా? అనేది రేవంత్ దృష్టిలో అప్రస్తుతం అంటారు. ఆయనకు కావాల్సిందల్లా ప్రతిపక్ష బీఆర్ఎస్‌ని వచ్చే ఎన్నికల్లో పూర్తిగా దెబ్బతీయడమే.ఇందుకోసం రాజకీయమే చేస్తారు.ఆ రాజకీయంలో ఎవరు మద్దతు కావాలో? ఎవరితో ప్రయోజనమో వారికే ప్రాధాన్యత ఉంటుంది.అయితే రేవంత్ ఆడుతున్న ఆటలో వైరుధ్యం ఎక్కడ అంటే..అసలు కాంగ్రెస్ వాదులు..కొత్తగా వచ్చిన నేతలు.తరతరాలుగా హస్తంలో ఉన్నవారికి ఫిరాయింపులు అంతగా రుచించవు.కానీ ఫిరాయింపులే మెట్లుగా చేసుకున్నవారికి అదేం పెద్ద విషయమేమీ కాదు.ఇప్పుడు రేవంత్ ఆడుతున్న ఆటలో లక్ష్యం ఒక్కటే బీఆర్ఎస్‌ని ఔట్ చేయడం..దానికోసం ఎలాంటి రాజకీయమైనా చేయడానికి రేవంత్ ముందుంటారు. ఎందుకంటే ఆయన ధర్మసత్రాన్ని నడపడం లేదు..రాజకీయాలు చేస్తున్నారు కాబట్టి పీఠమే సర్వస్వం అనుకునే రాజకీయంలో నీతినియమాలకు తావు లేదు. ఇందులో తప్పొప్పొల సంగతి, నైతికత అనైతిక సంగతి తర్వాత.ఇదే వ్యూహం మీదనే ఇప్పుడు తెలంగాణలో తాజా పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయాలన్నా..చంద్రబాబుతో అంటకాగినా..ఓ వర్గం మీడియాల ముందు మోకరిల్లినా అంతా రాజకీయం కోసమే.ఇది అర్థం అయితే రేవంత్ ఆడుతున్న గేమ్‌లో మిగులుతారు..లేదంటే ఎలిమినేట్ అవుతారు.మరి ఇప్పుడు సింగరేణి బొగ్గు స్కాంలు..ఫోన్‌ట్యాపింగ్ సిట్‌లు అన్నీ ఆ రాజకీయంలో భాగమే అని జనం అనుకుంటుంటే ఔననేవారుంటారు..కాదు అనేవారుంటారు.బొగ్గు మరకలు అంటినా..పార్టీ హస్తవ్యస్తమైనా రేవంత్‌కి డోంట్ కేర్..ఎందుకంటే ఆయన కాంగ్రెస్ వాదికాదు కాబట్టి.ఆయనకు రాజకీయమే కావాలి.ఆ రాజకీయంలో కేసీఆర్ అనే పేరు ఎట్లయిన కనుమరుగు కావాలి. మిగతా అంతా అనవసరం. అదే రేవంత్ అసలు సిసలు రాజకీయం.మరి రేవంత్ ఆడుతున్నరాజకీయం పండుతుందా? వికటిస్తుందా? అనేది తేలాలంటే ఎన్నికలవరకు ఆగాల్సిందే.

..........................

మానసాని కృష్ణా రెడ్డి
9618616110

## అనారోగ్యంతో మృతి చెందిన రాజ నరేందర్‌కు ఎమ్మెల్యే నివాళి



జనోదయ, బెల్లంపల్లి, జనవరి 24:

బెల్లంపల్లి పట్టణంలోని 19వ వార్డు బెల్లంపల్లి బస్తీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొగురం రాజ నరేందర్ శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. రాజ నరేందర్ మృతి చెందిన విషయం తెలిసిన వెంటనే స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ శనివారం పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మృతుడు రాజ నరేందర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ తోపాటు తాను ఎల్లప్పుడూ రాజ నరేందర్ కుటుంబానికి అండగా ఉంటారని తెలిపారు.

## బెల్లంపల్లి పట్టణాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తా

ఎమ్మెల్యే గడ్డం వినోద్

పలు వార్డుల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

జనోదయ, బెల్లంపల్లి, జనవరి 24:

బెల్లంపల్లి పట్టణాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తానని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. శనివారం బెల్లంపల్లి పట్టణంలోని పలు వార్డుల్లో అభివృద్ధి పనులను ప్రారంభించి మాట్లాడారు. బెల్లంపల్లి ప్రాంత సర్వతోముఖాభివృద్ధికి శక్తి వంచన లేకుండా పని చేస్తానన్నారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండబోదని చెప్పారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను పూర్తిస్థాయిలో పట్టణ అభివృద్ధికి వినియోగించి నాణ్యమైన పనులను చేపడతామని హామీ ఇచ్చారు. అంతకు ముందు ఎమ్మెల్యే గడ్డం వినోద్ యుఐడిఎఫ్, డీఎంఎఫ్ టి నుండి రూ 3.40 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థా



పనలు చేశారు. ముందుగా పట్టణంలోని 20,21,22,23 వార్డులకు సంబంధించిన బూడిద గడ్డ బస్తి, ఏఎంసి పిల్లలు చేపట్టనున్న రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 29,30,31,32 వార్డులకు సంబంధించి హనుమాన్ బస్తి, (హనుమాన్ మందిర్),బాబు క్యాంపు బస్తి లలో రూ 45 లక్షల వ్యయంతో రోడ్డు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. 28,33,34 హనుమాన్ బస్తి గ్రంథాలయం సమీపంలో రూ 40 లక్షలతో రోడ్డు ,డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే వినోద్ శంకుస్థాపన చేశారు. 3,17,18 వార్డుల్లో రూ కోటి 85 లక్షల వ్యయంతో రోడ్డు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. 15,16 వార్డుల్లో రేకుల భక్తి రామాలయం గుడి సమీపంలో రూ 20 లక్షలతో రోడ్డు డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పలుచోట్ల జరిగిన కార్యక్రమాల్లో స్థానిక మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

## సింగరేణి ఉత్తమ అధికారిగా వెంకటేష్ ఎంపిక

-ఉత్తమ సింగరేణియన్ గా సత్యనారాయణ -

జనోదయ, మందమర్రి జనవరి 24:

77 వ గణతంత్ర దినోత్సవంను పురస్కరించుకొని ఉత్తమ అధికారిగా కాసిపేట 1 గని డిప్యూటీ మేనేజర్ ఎం వెంకటేష్, ఉత్తమ సింగరేణియన్‌గా బత్తుల సత్యనారాయణ, హెడ్ ఓవర్ మెన్, కేకే ఓసిపి లు ఎన్నికయ్యారని ఏరియా సింగరేణి జిఎం ఎన్ రాధాకృష్ణ తెలిపారు. ఉత్తమ అధికారి ఉత్తమ సింగరేణియన్‌లుగా ఎన్నికైన వారిని ఈ నెల 26 న కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో నిర్వహించే సెంట్రల్ ఫంక్షన్ లో సంస్థ సిఎండి డి కృష్ణ భాస్కర్ చేతుల మీదుగా బహుమతి ప్రదానం, ప్రశంసా పత్రం అంద చేయబడుతుందన్నారు. అంతే కాకుండా మరో 10 మందిని ఏరియా ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఏరియా ఉత్తమ ఉద్యోగులను పట్టణంలోని సింగరేణి హై స్కూల్ గ్రౌండ్ లో నిర్వహించ నున్న రిపబ్లిక్ వేడుకల్లో ఘనంగా సన్మానించి, బహుమతి ప్రదానోత్సవం జరుగుతుందన్నారు. ఏరియా ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన వారిలో సిహెచ్ నర్సయ్య కోల్ కట్టర్, శాంతిఖని, మాటూరి రాజనర్సు సీనియర్ మైనింగ్ సర్దార్ శాంతిఖని, నాడెం సతీష్ కుమార్ ఎలక్ట్రిషన్ కాసిపేట 2 గని, మేకల కుమారస్వామి కోల్ కట్టర్ కాసిపేట 2 గని, లంక లక్ష్మణ్ కోల్ కట్టర్ కాసిపేట1 గని, గొలుసుల వెంకటేష్ జనరల్ అసిస్టెంట్ కాసిపేట1 గని, బడుగు సంపత్ రావు ఫిట్టర్ కేకే 5గని, బత్తిని రామన్న ట్రామర్ కేకే 5గని, కుర్రె రమేష్ ఈపీ ఆపరేటర్ కేకే ఓసిపి, దుర్గం రమేష్ కన్వేయర్ ఆపరేటర్ కేకే ఓసిపిలు ఉన్నారు.





## ఈనెల 28న బుగ్గలో దుకాణాల వేలం పాటలు

జనోదయ, బెల్లంపల్లి, జనవరి 24:

ఈనెల 28న మధ్యాహ్నం 12 గంటలకు బుగ్గ దేవాలయం వద్ద మహాశివరాత్రి జాతర సందర్భంగా ఫిబ్రవరి 14, 15, 16 మూడు రోజులపాటు ఏర్పాటు చేసుకునే దుకాణాల లైసెన్స్ హక్కుల కోసం వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు ఎండోమెంట్ అధికారి జి. బాపిరెడ్డి తెలిపారు. ప్రసాదాల విక్రయం, టై బజార్ నిర్వహణ, వాహనాల పార్కింగ్ నిర్వహణ కోసం నిర్వహించే ఈ వేలం పాటలో పాల్గొనే వ్యక్తులు ముందుగా రూ 20 వేల ధరావత్ సొమ్ము చెల్లించాల్సి ఉంటుందన్నారు. వేలంపాట ప్రారంభానికి ముందు ఒక పాస్పోర్ట్ సైజు ఫోటో, చిరునామా ధ్రువీకరణ పత్రం (ఆధార్ కార్డు, రేషన్ కార్డు), బ్యాంకు ఎకౌంటు పాస్ బుక్ జిరాక్స్ పత్రం సమర్పించాలని తెలిపారు. హెచ్చు పాట దారుడు పాట ముగిసిన వెంటనే 50 శాతం సొమ్మును చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. మిగతా 50 శాతం రెండు పోస్ట్ డేటెడ్ చెక్కులను సమర్పించాలని తెలిపారు. వేలం పాటకు సంబంధించిన షరతులను ముందుగానే చదివి వినిపిస్తారని చెప్పారు. వివరాలకు 9493003495 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.

## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు వేప నూనె పంపిణీ

జనోదయ, బెల్లంపల్లి, జనవరి 24:

బెల్లంపల్లి చంద్రవెల్లి గ్రామపంచాయతీలో శనివారం వ్యవసాయ శాఖ అధికారులు ఆత్మీయ ఆహార భద్రతా పథకం లో భాగంగా రైతులకు 33 శాతం రాయితీపై వేప నూనెను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి వ్యవసాయ అధికారి సుద్దాల ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ రైతులందరూ రసాయన పురుగు మందుల వాడకం తగ్గించి సేంద్రియ పురుగు మందులను వినియోగించాలని సూచించారు. నేల ఆరోగ్యం, రైతుల ఆరోగ్యం కాపాడుతూ, పర్యావరణాన్ని పరిరక్షిస్తూ నాణ్యమైన దిగుబడులు పొందాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం 33 శాతం రాయితీపై బెల్లంపల్లి మండలానికి 150 లీటర్ల వేప నూనెను మంజూరు చేసిందని తెలిపారు. రైతులం




దరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వేప నూనెను పంటలకు ఉపయోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిలుముల శ్రీనివాస్, ఉప సర్పంచ్ గజ్జెల్లి రాజ్ కుమార్, వ్యవసాయ విస్తరణాధికారి తిరుపతి, వార్డు సభ్యులు, ఐకెపి, అంగన్వాడి సిబ్బంది, గ్రామానికి చెందిన రైతులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి భద్రత మాసోత్సవం

హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు

జనోదయ, హుజురాబాద్ జనవరి 24

జాతీయ రహదారి భద్రత మాసోత్సవం సందర్భంగా శనివారం హుజురాబాద్ వాహనముల తనిఖీ అధికారి కంచి వేణు మరియు హుజురాబాద్ పట్టణ సీ ఐ కరుణాకర్ నేతృత్వంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద విజ్ఞాన్ స్కూల్ పిల్లలతో ర్యాలీ నిర్వహించారు. హుజురాబాద్ వాహనముల తనిఖీ అధికారి కంచి వేణు మాట్లాడుతూ....రోడ్డు ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా పాఠశాలలో రోడ్డు భద్రత మాసోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రాముఖ్యత, హెల్మెట్ ధరించడం, సీటుబెల్ట్ వినియోగం, జీబ్రా క్రాసింగ్ ద్వారా రోడ్డు దాటడం, వేగ నియంత్రణ అవసరం వంటి అంశాలపై వివరించారు. చిన్న వయసులోనే రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తే ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు.విద్యార్థులతో నినాదాలు, పోస్టర్ ప్రదర్శన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి రోడ్డు భద్రత సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. "విద్యార్థులే భవి ష్యత్తు రోడ్డు



వినియోగదారులు. వారిలో ఇప్పుడే భద్రతా అలవాట్లు పెంపొందిస్తే సమాజం సురక్షితంగా మారుతుంది" అన్నారు. అనంతరం హుజు రాబాద్ సీఐ కరుణాకర్ మాట్లాడుతూ హెల్మెట్ ధరించండి – ప్రాణాలను కాపాడుకోండి", "అతివేగం ప్రమాదకరం", మరియు "మద్యం సేవించి వాహనం నడపరాదు" అని అన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి కోటేశ్వర్ రవాణా,స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

జనోదయ



# రామగుండంలో మావోయిస్టుల లొంగుబాటు

**ఎనిమిది మంది అజ్ఞాతం వీడి జనజీవన స్రవంతిలోకి అడుగులు**

**లొంగిపోయిన వారికి పునరావాస హామీ**

**ఆయుధాలు వదిలితే ప్రభుత్వం అండగా నిలుస్తుంది**

**రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిశోర్ ఝూ**

**జనోదయ, పెద్దపల్లి ప్రతినిధి**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో కీలక పరిణామం చోటుచేసుకుంది. నిషేధిత సీపీఐ (మావోయిస్టు) పార్టీకి చెందిన ఎనిమిది మంది మిలీషియా, కోరియర్, సాంస్కృతిక విభాగం, లోకల్ కమిటీ సభ్యులు శనివారం పోలీసుల ఎదుట లొంగిపోయారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పునరావాస విధానాలు, పోలీస్ శాఖ చూపుతున్న మానవీయ దృక్పథాన్ని తెలుసుకుని, కుటుంబాలతో కలిసి ప్రశాంత జీవితం గడపాలనే నిర్ణయంతో ఈ అడుగు వేశామని లొంగిపోయిన వారు వెల్లడించారు. ఈ లొంగుబాటు రామగుండం కమిషనరేట్ కార్యాలయంలో కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిశోర్ ఝూ ఎదుట జరిగింది. లొంగిపోయిన ప్రతి ఒక్క రికీ తెలంగాణ ప్రభుత్వం అందించే పునరావాస పథకాల కింద లభించే అన్ని ప్రయోజనాలను అందజేస్తామని పోలీసులు స్పష్టం చేశారు. జీవనోపాధి, ఆర్థిక సహాయం, స్వావలంబనకు అవసరమైన మద్దతు పూర్తిస్థాయిలో కల్పిస్తామని హామీ ఇచ్చారు. లొంగిపోయిన ఈ ఎనిమిది మంది గతంలో ఛత్తీస్‌గఢ్



రాష్ట్రం బీజాపూర్ జిల్లా, తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో మిలీషియా, కోరియర్, సాంస్కృతిక ప్రచార విభాగాలు, లోకల్ కమిటీ స్థాయిల్లో క్రియాశీలంగా పనిచేశారు. స్థానిక మిలీషియా సమీకరణ, సమాచార సేకరణ, లాజిస్టిక్స్ వంటి పనుల్లో వీరి పాత్ర ఉన్నట్లు పోలీసులు తెలిపారు. వీరిలో ధర్మాజీ శ్రీకాంత్ మాత్రమే తెలంగాణకు చెందిన వాడు కాగా, మిగిలిన వారు ఛత్తీస్‌గఢ్‌కు చెందినవారని అధికారులు వెల్లడించారు. పోలీసులు ఈ సందర్భంగా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులకు బహిరంగ ఆహ్వానం పలికారు. ఆయుధాలు, అజ్ఞాత జీవితం విడిచిపెట్టి తమ గ్రామాలకు తిరిగి రావాలని, అభివృద్ధి బాటలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. లొంగుబాటుకు ముందుకు వచ్చే వారికి పునరావాసం, జీవనోపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని తెలిపారు. ఇది కేవలం మాటల హామీ కాదని, అమలులోనూ పూర్తి మద్దతు ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. ప్రస్తుత సమాజంలో యువత చైతన్యవంతంగా మారుతున్నదని, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్నదని పోలీసులు పేర్కొన్నారు. చదువుతున్న యువత మావోయిస్టు మార్గాన్ని ఎంచుకోవడం లేదని, రిక్రూట్ మెంట్ గణనీయంగా తగ్గిందని తెలిపారు. ఈ లొంగుబాటు సంఘటన, హింసాత్మక మార్గం కన్నా శాంతియుత జీవనమే ఉత్తమమన్న సందేశాన్ని బలంగా చాటుతోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (పాలన) శ్రీనివాస్, సహాయ పోలీస్ కమిషనర్ ప్రతాప్, ఇన్‌స్పెక్టర్లు రాజేంద్ర ప్రసాద్, భీమేష్, రిజర్వ్ ఇన్ స్పెక్టర్ శేఖర్, రిజర్వ్ సబ్ ఇన్ స్పెక్టర్లు వెంకట్, శివ తదితర అధికారులు పాల్గొన్నారు. “పోరు వద్దు – ఊరు ముద్దు… ఆయుధాలు వదిలి జన జీవన స్రవంతిలో కలవండి” అన్న పోలీసుల పిలుపు, రాబోయే రోజుల్లో మరిన్ని లొంగుబాట్లకు దారి తీసే అవకాశముంది.



# అన్నదాతలను కాపాడుకుంటాం

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**చొప్పదండి : జనోదయ:**

చొప్పదండి నియోజకవర్గంలోని రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చివరి మడి వరకు సాగునీరు అందించి పంటలను కాపాడుకుంటామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం స్పష్టం చేశారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్ కు శనివారం సాగునీటిని విడుదల చేసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి రిజర్వాయర్ పంపుల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి గోదావరి జలాలకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ… రైతులు అడగకముందే వారి అవసరాన్ని గుర్తించి జనవరి మాసంలోనే ముందస్తుగా సాగునీటిని విడుదల చేయించామని తెలిపారు. గత బీఆర్ఎస్ పాలనలో పంటలకు నీళ్లు ఇవ్వాలంటూ ధర్నాలు, రాస్తారోకోలు చేస్తే అక్రమ కేసులు పెట్టి అర్ధరాత్రి అరెస్టులు చేశారని గుర్తుచేశారు. మార్చి నెలకు ముందు సాగునీరు విడుదల చేసిన దాఖలాలు అప్పట్లో లేవని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జనవరి మాసంలోనే సాగునీటిని విడుదల చేసి రైతులకు భరోసా ఇచ్చినట్లు తెలిపారు. చొప్పదండి నియోజకవర్గాన్ని ‘వాటర్ హబ్’గా తీర్చిదిద్దుతామని చెప్పారు. నారాయణపూర్ రిజర్వాయర్ నిర్వాసితులను అన్ని విధాలా ఆదుకుంటామని, ఇప్పటికే రూ.23.50 కోట్ల నిధులు మంజూరు చేయించామని, త్వరలో మరో రూ.20 కోట్లు మంజూరు చేయించనున్నట్లు వెల్లడించారు. భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి నిర్వాసితులకు పరిహారం అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. తన విజ్ఞప్తికి స్పందించి ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి నారాయణపూర్ రిజర్వాయర్‌కు నీటిని విడుదల చేయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృతజ్ఞతలు



తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ వెలిచాల తీర్మల్ రావు, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ముద్దం నాగేష్, సర్పంచులు దీకొండ బాబ లక్ష్మి మధు, ఎడవెల్లి శశిధర్ రెడ్డి, వేముల భాస్కర్, పడాల రాజన్న, రేండ్ల శ్రీనివాస్, బారరాజు ప్రభాకర్ రెడ్డి, బాస వేణి శ్రీనివాస్, బిర్ల ఆనంద్, తిరుపతి, నాయకులు దుబ్బాసి బుచ్చయ్య, సాగి అజయ్ రావు, బుర్గ గంగన్న, రోమాల రమేష్?తో పాటు రైతులు పాల్గొన్నారు.



# లేబర్ కోడ్‌లను నిరసిస్తూ సమ్మె నోటీసు

**-సిఐటియు నాయకులు వెంకట స్వామి -**



**జనోదయ, మందమర్రి జనవరి 24:**

కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసు కొచ్చిన లేబర్ కోడ్‌ల అమలును నిరసిస్తూ కార్మిక సంఘాలు ఇచ్చిన ఫిబ్రవరి 12న సమ్మె పిలుపును విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటియు) బ్రాంచ్ అధ్యక్షులు సాంబారు వెంకటస్వామి కోరారు. ఈ మేరకు శనివారం ఏరియా సింగరేణి జిఎం కార్యాలయంలో జిఎం ఎన్ రాధాకృష్ణను కలిసి సమ్మె నోటీస్ అందచేశారు. ఈ సందర్భంగా వెంకట స్వామి మాట్లాడుతూ కొత్తగా తీసుకువచ్చిన లేబర్ కోడ్ ల వలన కార్మికులకు తీవ్ర నష్టం జరగడమే కాకుండా, కార్మిక సంఘం ఏర్పాటు మొదలు కొని చివరకు సమ్మె చేయడానికి సైతం అనేక నిబంధనలను పెట్టుబడిదారులకు అనుగుణంగా తీసుకువచ్చారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కనీస వేతనం అనేది ఏ విధంగా నిర్ణయిస్తారో తెలియ జేయకుండా ఫ్లోర్ వేజెస్ను పెట్టారని, కార్మికులు దాచుకునే పట్టు పైసలను రికవరీ లేకుండా చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు.వీటన్నింటిని వ్యతిరేకిస్తూ అన్ని కార్మిక సంఘాలు, రైతు సంఘాలు కలిసి ఫిబ్రవరి 12న చేస్తున్న దేశవ్యాప్త సమ్మెను సింగరేణిలో విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జడల ప్రవీణ్, దెబ్బటి శ్రీనివాస్, నామని సురేష్, ఆర్గనైజర్ బాసబోయిన కుమారస్వామి, చైతన్య రెడ్డి, నాగవల్లి శ్రీధర్, దుర్గం రాంబాబు, అజయ్, శరణ్, రమేష్, సత్యనారాయణలు పాల్గొన్నారు.

# అంగన్వాడి చిన్నారులకు యూనిఫామ్ పంపిణీ



**జనోదయ, మందమర్రి జనవరి 24:**

మండలంలోని పొన్నారం గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడి కేంద్రం చిన్నారులకు యూనిఫామ్ పంపిణీ చేశారు. శనివారం అంగన్వాడి కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెంచాల మధు చిన్నారులకు యూనిఫామ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రం చిన్నారులకు పౌష్టికాహారం, మెనూ ప్రకారం అందించాలన్నారు. అంగన్వాడి కేంద్రంలో విద్యార్థులకు కావలసిన సౌకర్యాలు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతో పాటు మెనూను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెంచాల అమృత – రాజలింగు, అంగన్వాడి టీచర్ రజిత, గ్రామస్థులు పాల్గొన్నారు.

# లారీ ఢీకొని 18 గొర్రెలు మృతి

**జనోదయ, మందమర్రి జనవరి 24:**

పట్టణంలోని హైదరాబాద్ చాంద జాతీయ రహదారిపై లారీ ఢీకొని 18 గొర్రెలు మృతి చెందగా మరో 10 గొర్రెలు తీవ్రంగా గాయపడ్డ ఘటన శనివారం చోటు చేసుకుంది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణ మున్సిపల్ పరిధిలోని నార్లపూర్ గ్రామానికి చెందిన గొర్రె కాపరులు అరుకటి మొండి, చిట్టవేన మల్లయ్య, అరుకటి సదానందంలు తమ గొర్రెలను మేపేందుకు జాతీయ రహదారి దాటిస్తుండగా అతివేగంగా మద్యం మత్తులో మంచిర్యాల నుండి బెల్లంపల్లి వైపు లారీ నడిపి అందుగుల పేట ఇండియన్ పెట్రోల్ బంక్ సమీపంలో లారీ అదుపు తప్పి గొర్రెల మందపై దూసుకు వెళ్లగా ఈ ఘటనలో 26 గొర్రెలు చెల్లా చెదురయ్యాయి. ఈ ప్రమాదంలో 18 గొర్రెలు సంఘటనా స్థలంలో మృతి చెందగా, మిగిలిన 8 గొర్రెలు తీవ్ర గాయాలతో చెల్లాచెదురుగా పడిపోయాయి. గొర్రెల కళేబరాలతో జాతీయ రహదారి రక్త సిక్తం కాగా జంతు కలేబరాలతో, మాంసం ముద్దులతో జాతీయ రహదారి భయానకంగా మారింది. ఈ ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ మద్యం మత్తులో అతివేగంగా వాహనాన్ని నడిపి మూగ జీవాల ప్రాణం తీశారని బాధితులు వాపోయారు. లారీ గొర్రెలమందపై దూసుకు వచ్చి మూగ జీవాల ఉసురు తీసిందని, ఏదైనా వాహనాల మీదకు దూసుకుపోతే ప్రాణ నష్టం జరిగేదని పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాధిత గొర్రె కాపరులు మాట్లాడుతూ గత 20 సం,,గా గొర్రెల కాపరులుగా జీవనోపాధి పొందుతూ కుటుంబాలను పోషించుకుంటున్నామని ఈ ప్రమాదంలో 18 గొర్రెలు మృతి చెందగా మరో 8 గొర్రెలు తీవ్ర గాయాల పాలయి సుమారు 3 లక్షల మేర నష్టం వాటిల్లిందని తమను ప్రభుత్వం, అధికారులు ఆదుకొని తగిన న్యాయం చేయాలని బాధితులు విలపించారు. ఈ మేరకు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాద స్థలాన్ని పట్టణ ఎస్సై గోపతి నరేష్ పరిశీలించి ప్రమాద కారణాలను బాధితులను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై గోపతి నరేష్ తెలిపారు.



### గొర్రె కాపరులను ఆదుకోవాలి

**-గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ -**

రోడ్డు ప్రమాదంలో 18 గొర్రెల మృతి చెందిన ఘటనలో తీవ్రంగా నష్ట పోయిన గొర్రె కాపరులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ డిమాండ్ చేశారు. 18 గొర్రెలు మృతి చెంది మరో 10 గొర్రెలు తీవ్ర గాయాలు పాలైన సమాచారం తెలుసుకున్న వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని బాధితులను పరామర్శించి ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్రెలను మేపేందుకు రహదారి దాటిస్తుండగా మద్యం మత్తులో అజాగ్రత్తగా అతివేగంగా వాహనాన్ని నడిపి గొర్రెల మృతికి కారణమై బాధిత గొర్రె కాపరుల కుటుంబాలకు తీవ్ర నష్టం చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గొర్రెల పెంపకాన్ని వృత్తిగా చేపట్టి వాటిని నమ్ముకొని ఉపాధి పొందుతున్న గొర్రెల కాపరులకు ప్రమాదం రూపం లో తీవ్ర నష్టం జరగడమే కాకుండా ఉపాధి కోల్పోయే ప్రమాదముందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ప్రమాదంలో సుమారు 3 లక్షల మేర నష్టం వాటిల్లిందని, మానవతా దృక్పథంతో ఆలోచించి బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చెగొండ రాజన్న యాదవ్, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు చిల్లా రపు సంతోష్ యాదవ్, అర్కటి మొండి, అరుకటి రాజాలు, చిట్టవేణి మల్లయ్య యాదవ్, అరకటి సధి యాదవ్, యూత్ నాయకులు సాగర్ యాదవ్, చిట్టవేన కొమురన్న యాదవ్, కేశవైన సత్యనారాయణ యాదవ్, సంధనవేణి మల్లేష్ యాదవ్‌లు పాల్గొన్నారు.

# బ్యాంక్ చెక్ బుక్ పోగొట్టుకున్న బాధితుడు

**- దొరికితే ఇవ్వాలని వేడుకోలు -**

**జనోదయ, మందమర్రి జనవరి 24:**

పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో బ్యాంకు చెక్ బుక్ పోగొట్టుకున్న ఘటన శనివారం చోటు చేసుకుంది. పట్టణం లోని మందమర్రి (వి)కి చెందిన అడబత్తుల అశోక్ వ్యక్తిగత పని నిమిత్తం ద్విచక్ర వాహనంపై పాత బస్టాండ్ కు వచ్చి దురదృష్ట వశాత్తు తన బ్యాంక్ ఖాతా చెక్ బుక్ చేజార్చుకున్నారు. పట్టణంలోని కళ్యాణి ఖని స్టేట్ బ్యాంక్లో ఖాతా గల అకౌంటుకి సంబందించిన చెక్ బుక్ లో చెక్ నెంబర్ 933946 నుండి 934045 వరకు ఉన్నాయని ఎవరికైనా దొరికితే ఇవ్వాలని కోరారు. ఆ చెక్ బుక్ లోని చెక్కులు ఎవరైనా దుర్వినియోగం చేస్తే చట్టపరమైన చర్యలకు గురవుతారని తెలిపారు. చెక్ బుక్ ఎవరికైన దొరికితే 9502242548 సెల్ నెంబర్‌కు సమాచారం అందించాలని కోరారు.




జనోదయ



# రాధాకృష్ణ నీది కట్టుకథ అని ఒప్పుకో..

(మొదటి పేజీతరువాయి)

అప్పగించడానికే ఇలా చేశారంటూ కట్టు కథనాలను, పిట్ట కథలను అల్లి వార్త ప్రచురించారని విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన సైట్ విజిట్ చేయటం అనేది కేవలం సింగరేణిలో మాత్రమే ఉన్నది, తమ హయాంలో ప్రవేశ పెట్టింది అంత కన్నా కాదని రుజువులతో వివరించారు. 2018, 2021, 2023 లో కోలిండియా అనుబంధ సంస్థ అయిన సీఎంపీడీఐఎల్ రూపొందించిన సింగరేణి టెండర్ డాక్యుమెంట్‌లో, ఇతర కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన ఎన్ఎండీసీ, ఐఐటీ, ఐఐఎం, ఫైనాన్స్ విభాగం, డిఫెన్స్ విభాగం, గుజరాత్ రాష్ట్రంలోని ప్రభుత్వ రంగ సంస్థలు, ఇతర చాలా కంపెనీల్లో చాలా ఏళ్లుగా ఉన్నట్లు, ఆయా కంపెనీలకు సంబంధించిన టెండర్ లేఖలను విలేకరులకు చూపించారు. కోలిండియాకు అనుబంధ సంస్థ అయిన సీఎంపీడీఐఎల్ వారు సింగరేణి సంస్థకు సూచించిన టెండర్ నిబంధనలలో సైట్ విజిట్ జరపడం తప్పనిసరి అని పేర్కొన్నదని సీఎంపీడీఐఎల్ నిబంధన మేరకే సింగరేణి సంస్థ 2018 నుంచి ఈ నిబంధనను పాటిస్తూ వస్తుందన్నారు. ఈ నిబంధన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొత్తగా పొందుపరిచారు అన్నది పూర్తి అవాస్తవమని పేర్కొన్నారు. ఇది దేశవ్యాప్తంగా ఉన్న నిబంధన అని, తాము కొత్తగా రూపొందించింది కాదు అని స్పష్టం చేశారు. సింగరేణిలో డీజిల్ సరఫరా ను కాంట్రాక్టర్లకే అప్పగించడం ద్వారా మరో కుంభకోణానికి తెరలేపారన్న హరీశ్ రావు ఆరోపణలను ఆయన ఖండించారు. డీజిల్ సరఫరా విధానంలో మార్పులు కూడా తమ హయాంలో జరగలేదని, 2022లోనే అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ఈ విధానం అమలులోకి వచ్చిందని తెలిపారు. జీఎస్టీ విధాన మార్పులు, డీజిల్ దొంగతనాలు నివారించడానికే ఈ నిర్ణయం తీసుకున్నారని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా కాంట్రాక్టర్లలోనూ ఈ పద్ధతే అమలులో ఉందన్న విషయాన్ని గుర్తుచేశారు. సింగరేణి సంస్థ టెండర్లను రాష్ట్ర ముఖ్యమంత్రి బావ మరిదికి కట్టబెడుతున్నట్లు ఒక కట్టు కథను ప్రచారం చేస్తున్నారని, వారు పేర్కొన్నట్లుగా సుజన్ రెడ్డి కంపెనీ శోధా కన్స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్. కంపెనీ ఎండి దీప్తి రెడ్డి. ఆమె మాజీ టి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి కుమార్తె. ఆమె భర్త, ఆయన అల్లుడే సుజన్ రెడ్డి అని వివరించారు. అలాగే సింగరేణి వ్యాప్తంగా పలు కాంట్రాక్టు పనులు నిర్వహిస్తున్న ఐదు ప్రముఖ కాంట్రాక్టర్లు కూడా టీఆర్ఎస్ నేతలకు బంధువులు లేదా సన్నిహితులు అని వివరించారు. హరీశ్ రావుకు కానీ ఇంకా ఎవరికైనా కానీ అనుమానాలు ఉన్నట్లయితే తనను కోరినట్లయితే వివరించేవాడిని అని పేర్కొన్నారు. కేవలం నైనీ బ్లాక్ టెండర్ పైనే కాకుండా 2014 నుండి ఇప్పటి వరకు జరిగిన అన్ని రకాల టెండర్లపై కూడా విచారణ చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామని, రాష్ట్ర ముఖ్యమంత్రి విదేశీ పర్యటనలో ఉన్నారని ఆయన రాగానే తాను స్వయంగా ఆయనతో మాట్లాడి విచారణకు ఆదేశించేలా చూస్తానని పేర్కొన్నారు. అప్పుడు వాస్తవాలు ప్రజలకు తెలుస్తాయన్నారు. “సింగరేణి తెలంగాణ ప్రజల ఆస్తి. దీనిపై వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాల కోసం బురదజల్లడం రాష్ట్రానికి నష్టం చేస్తుంది” అని హెచ్చరించారు. “నేను రాజకీయాల్లోకి వచ్చినది ఆస్తులు దోచుకోవడానికి కాదు. ప్రజల ఆస్తులను కాపాడటానికే వచ్చాను. సింగరేణి కార్మికుల చెమటతో ఏర్పడిన ఈ ఆస్తులను ఎట్టి పరిస్థితుల్లో రాబందులకు అప్పగించను” అని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. తాను మండుటెండలో పీపుల్స్ మార్చ్ పేరిట పాదయాత్ర నిర్వహించి సింగరేణి గనులను సందర్శించానని, సింగరేణి కార్మికుల రక్తం, స్వేదముతో బొగ్గు ఉత్పత్తి జరుగుతుందని, ఇటువంటి బొగ్గు సంపద పైన ఎటువంటి రాబందులు, గద్దలు, పెద్దలను వాలకుండా చూడడమే తన కర్తవ్యమన్నారు. సింగరేణి బొగ్గు ఉత్పత్తిని మరింత పెంచుకోవాల్సిన అవసరం అత్యంత కీలకమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. గత పదేళ్లలో కొత్త బొగ్గు గనుల అభివృద్ధిలో తగిన ప్రయత్నాలు జరగకపోవడం వల్ల భవిష్యత్తులో ఉత్పత్తి, ఆదాయం తగ్గి వేలాది కుటుంబాల ఉపాధి ప్రమాదంలో పడే పరిస్థితి ఉందని హెచ్చరించారు. ప్రపంచవ్యాప్తంగా విద్యుత్ రంగంలో మార్పులు, గ్రీన్ ఎనర్జీ వైపు అడుగులు పెరుగుతున్న నేపథ్యంలో, నాణ్యమైన బొగ్గు గనులను త్వరగా సొంతం చేసుకుని ఆపరేషన్లోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే సింగరేణిని కేవలం బొగ్గుకే పరిమితం చేయకుండా క్రిటికల్ మినరల్స్ రంగంలోనూ విస్తరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు. వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాల కోసం సింగరేణిపై తప్పుడు ప్రచారాలు చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం, సింగరేణి మేనేజ్మెంట్ మరియు కార్మికులు పూర్తి కమిట్మెంట్తో సంస్థ భవిష్యత్తును కాపాడుతారని స్పష్టం చేశారు. 40 సంవత్సరాలుగా ఉన్నత విలువలతో తాను పనిచేస్తున్నాననీ, తన వ్యక్తిత్వ హననానికి రాధాకృష్ణ పూనుకున్నారని, అందుకే వాస్తవాలు వివరించాన్నారు. కనుక రాధా కృష్ణ తాను రాసిన రాతలు అవాస్తవమని, తిరిగి ప్రజలకు వివరించాలని, లేనట్లయితే తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. తాను 40 సంవత్సరాలుగా కొన్ని ఉన్నత విలువలతో పనిచేస్తున్నానని, తన వ్యక్తిత్వాన్ని దెబ్బతీయాలనుకుంటే చూస్తూ ఊరుకోనన్నారు.

## నైనీ టెండర్ రద్దు చేశారంటే..

# స్కాం జరిగినట్టే కదా?

### మాజీ మంత్రి హరీష్ రావు సూటి ప్రశ్న

**హైదరాబాద్ :** బొగ్గు కుంభకోణం విషయంలో అవినీతి ఆరోపణలు రావడంతో నైనీ టెండర్ రద్దు చేశారంటే, స్కాం జరిగినట్లేనని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపించారు. శనివారం హరీష్‌రావు ఎక్స్ వేదికగా స్పందించారు. నైనీ వ్యవహారంలో మంత్రి భట్టి మసిబూసి మారేడు కాయ చేస్తున్నారని ఆరోపించారు. సింగరేణిలో సోలార్ స్కాం చేసిన ఆరోపణలపై మౌనం ఎందుకు వహిస్తున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి బావమరిది కోసమే ఈ తతంగమంతానని విమర్శించారు. బొగ్గు కుంభకోణంలో అవినీతి జరగలేదని సూటిగా చెప్పలేక, విషయాలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. నైనీ టెండర్ రద్దు చేయడమే అవినీతికి నిదర్శనమని, అదే తరహాలో పిలిచిన మిగిలిన టెండర్లను ఎందుకు రద్దు చేయడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బొగ్గు కుంభకోణంలో అవినీతి జరగలేదని చెప్పకుండా బీటింగ్ అరౌండ్ ద బుష్ లా ఏదో చెప్పి, మసిబూసి మారేడు కాయ చేసారు. మీరెన్ని సాకులు చెప్పినా మీ కాంగ్రెస్ పాలనలో బొగ్గు కుంభకోణం జరిగింది నిజం. అందులో రేవంత్ రెడ్డి బామ్మర్ది రింగ్ మెన్‌గా పాత్ర పోషించింది నిజం. నేను సూటిగా అడుగుతున్నా. ఏ స్కాం జరగకుంటే నైనీ టెండర్లను రద్దు చేస్తున్నట్లు ఎందుకు ప్రకటించారు నిన్న బయటపెట్టిన మరో కుంభకోణం.. సోలార్ పవర్ స్కాం గురించి ఎందుకు ఒక్క మాట కూడా ప్రెస్ మీట్ లో మాట్లాడలేదని నిలదీశారు. నైనీని రద్దు చేసినట్లే మిగతా అన్ని టెండర్లను ఎందుకు రద్దు చేయడం లేదు? సైట్ విజిట్ సర్టిఫికేట్ నిబంధనను



బిఆర్ఎస్ మీద నెట్టే ప్రయత్నం చేయడం వల్ల నిజాలు అబద్ధాలు అయిపోవు. జరిగిన స్కాంలు, స్కీంలుగా మారిపోవని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి, బావమరిది కుంభకోణంపై విచారణకు హామీ ఇస్తే లేఖ రాస్తా సైట్ విజిట్ నిబంధనను 20 18లోనే మొదలైందని చెప్పి, దానికి కేంద్ర ప్రభుత్వ సంస్థలను ఉదాహరణలుగా చెప్పి ఏం చెప్పదలుచుకున్నారు. అది తప్పు కాకుంటే నైనీ ఎందుకు రద్దు చేసినట్లు? ఇదే సైట్ విజిట్ విధానం సింగరేణిలో కూడా అమలు చేసామని ఇప్పటికైనా ఒప్పుకున్నందుకు ధన్యవాదాలని అన్నారు. భట్టి గారూ. మీరంటే నాకు చాలా గౌరవం. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తిపై విచారణ జరగాలంటే సిట్టింగ్ జడ్జీ లేదా కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన సీబీఐ మాత్రమే చేయగలవు అన్న ఉద్దేశ్యంతోనే లేఖ రాసాను. మీరు నిజంగా రేవంత్ రెడ్డి, అతని బావమరిది కుంభకోణం మీద నిష్పక్షపాతంగా విచారణ జరిపిస్తాను అని హామీ ఇస్తే మీకూ లేఖ రాయడానికి సిద్ధమని హరీష్ రావు స్పష్టం చేశారు.

## ఎంపీలు బండి సంజయ్, అరవింద్‌కు లీగల్ నోటీసులు..

### సివిల్, క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించిన కేటీఆర్



భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు తనపై, తన కుటుంబంపై నిరాధారమైన, పరువు నష్టంకలిగించే వ్యాఖ్యలు చేసినందుకుగానూ బీజేపీ ఎంపీలు బండి సంజయ్ కుమార్, ధర్మపురి అరవింద్‌లకు విడివిడిగా లీగల్ నోటీసులు జారీ చేశారు. తన రాజకీయ ప్రతిష్టను దెబ్బతీసేలా, ప్రజల్లో తనపై ఉన్న నమ్మకాన్ని సడలించేలా వీరు చేసిన వ్యాఖ్యలను కేటీఆర్ తీవ్రంగా పరిగణించారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉండి అడ్డగోలుగా మాట్లాడిన వీరు వెంటనే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రాజకీయ లబ్ధికోసం బీజేపీ ఎంపీలు బండి సంజయ్, అరవింద్‌లు తన పరువుకు నష్టం కలిగించేలా మాట్లాడడాన్ని కేటీఆర్ ఖండించారు. ఎలాంటి సాక్ష్యాధారాలు లేకుండా కేవలం దురుద్దేశ పూర్వకంగా, రాజకీయాల కోసం వీరిరువు దిగజారి మాట్లాడుతున్నారని ఆయన తెలిపారు. ఇప్పటికే కేంద్రమంత్రి బండి గతంలో చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన కేసు న్యాయస్థానంలో ఉన్నప్పటికీ, చట్ట వ్యతిరేకంగా ఆయన మరోసారి తనపై నోరు పారేసుకున్నారని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఈ మేరకు బండి సంజయ్, అరవింద్ లకు కేటీఆర్ తన న్యాయ వాదులతో నోటీసులు పంపించారు.